www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 14 డిసెంబర్ 2024

5

రోలర్ స్కేటింగ్‌లో హన్షిత్‌కు సిల్వర్ మెడల్

ప్రజాశక్తి - అంబాజీపేట

మైసూర్(కర్ణాటక)లో ఈనెల 5 నుంచి 15 వరకూ నిర్వహిస్తున్న 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో ఇసుకపూడి పెందిపేటకు చెందిన కుంచె హన్షిత్(6) ఏపి నుంచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నట్లు శుక్రవారం కోచ్ తెలిపారు. కాకినాడ లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కుంచె రాజేష్, శ్వేత కుమారుడు హన్షిత్ ఇంత చిన్న వయస్సులోనే జాతీ య స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. హన్షిత్ సిల్వర్ సాధించడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు.

సిల్వర్ మెడల్ సాధించిన హన్షిత్

ఇదేం బాదుడు బాబూ...

పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ప్రజల బెంబేలు

సర్దుబాటు, సర్‌ఛార్జీలతో ఆర్థిక భారం

ప్రజాశక్తి - యంత్రాంగం

సాధారణంగా విద్యుత్ వాడకం తగ్గితే బిల్లులో తగ్గుదల కనిపిస్తుంది. కాని నవంబర్, డిసెంబర్ నెలల బిల్లుల్లో యూనిట్లు తగ్గినా విద్యుత్ ఛార్జీలు మాత్రం పెరిగిపోయాయి. కారణం సర్‌ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలే. వాడకున్న కరెంటు కంటే ఈ అదనపు ఛార్జీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాడుకున్న దానికంటే రెండు మూడు రెట్లు అదనంగా కరెంటు బిల్లులు రావడంతో 'ఈ బాదుడు మేం తట్టుకోలేం బాబు' అంటూ గగ్గోలు పెడుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు సంబంధించి ఎపిఇపిడిసిఎల్ ఛార్జీలను ప్రస్తుతం వసూలు చేస్తున్నారు. ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఎ2 పేరుతో ఇవి ప్రస్తుత బిల్లుతో వస్తున్నాయి. సర్‌ఛార్జీలతో కలిపి వీటిని వసూలు చేయడంతో ప్రతి విద్యుత్ వినియోగదారునిపై ఈ భారం పడుతుంది. 15 నెలల పాటు ఈ భారం పడనుంది. నవంబర్‌లో ఎఫ్‌పిపిసిఎ వసూలు చేయగా డిసెంబర్‌లో ఎఫ్‌పిపిసిఎ2ను కూడా కలిపి వసూలు చేస్తున్నారు. ఒక్కో కుటుంబం పై రూ.100 నుంచి రూ.500 వరకూ అదనపు భారం పడుతుంది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీలు గుప్పించిన కూటమి నేతలు నేడు అధికారంలోకి వచ్చిన ఆరునెలలకే సర్దుబాటు ఛార్జీల పేర భారం మోపడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం బాదుడు బాబు అంటూ నోళ్ళ వెళ్లదీస్తున్నారు.



SCNO 1433078401003655
NAME SMT.N.ADI LA
ADDR DOWLESWARAM
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.0KW
CONNECTED LOAD 1.0KW
MNo 4634941 MF:1.0

	READING	MONTH	STS
PRES KWH	1655	10-12-2024	1
PREV KWH	1589	07-11-2024	1

AVG UNITS	185
BILLED UNITS	66
RMD	0.67KVA
ENERGY CHRG	189.18
FIXED CHRG	10.00
CUST CHRG	30.00
ED	3.96
SURCHARGES	25.00
ED INT	0.03
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	153.95
FPPCA2 CHRG	105.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	-0.12
BILL AMOUNT	517.00
GOVT SUBSIDY	24.00
BILL AFT SUB	493.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/24	0.00
AFT 01/04/24	401.77
NET BILL	894.77

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన ఎస్.ఆదిలక్ష్మి కుటుంబం ఎర్రకొండపై నివాసం ఉంటోంది. ఆమె ఇంటికి సంబంధించి కరెంటు బిల్లు ఎప్పుడూ రూ.250 మించి రాదు. డిసెంబర్ బిల్లులో 66 యూనిట్ల కరెంట్‌ను వాడుకున్నట్లు చూపారు. కాని బిల్లు మాత్రం రూ.894 రావడంతో అవాక్కైంది.66 యూనిట్లకు ఎనర్జీ ఛార్జ్ 189.18 కాగా ఫిక్స్డ్ ఛార్జ్ రూ.10, కస్టమర్ ఛార్జ్ రూ.30, ఇడి ఛార్జ్ రూ.3.96, సర్‌ఛార్జ్ రూ.25, ఎఫ్‌పిపిసిఎ రూ.153, ఎఫ్‌పిపిసిఎ2 కింద మరో రూ.105, ఎఫ్‌టి పేరుతో రూ.401 వేశారు. వెరసి మొత్తం బిల్లు రూ.894 వేయడంతో ఆమె లబోదిబోమంటుంది. వాడుకున్న కరెంటుకు నాలుగు రెట్లు ఛార్జీ వేశారని వాపోతోంది.

వినియోగం తగ్గినా అదనంగా బిల్లులు

చెముడులంకకు చెందిన తమ్మన శ్రీనివాస్‌కు నవంబర్ నెలకు సంబంధించి 190 యూనిట్లకు రూ.950 బిల్లు వచ్చింది. డిసెంబర్‌లో కరెంటు వాడకం తగ్గింది. డిసెంబర్‌లో 187 యూనిట్లు మాత్రమే వాడుకున్నారు. డిసెంబర్‌లో రూ.1,048 బిల్లు వచ్చింది. గతనెల కంటే మూడు యూనిట్లు తగ్గినా కరెంటు బిల్లు తగ్గక పోగా గత నెలకంటే అదనంగా రూ.98 వచ్చింది. డిసెంబర్ నెలలో సర్‌ఛార్జ్ రూ.25, ఎఫ్‌పిపిసిఎ రూ.86, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జ్ రూ.76 అదనంగా వచ్చింది. వాడుకున్న కరెంటు కంటే రూ.187 అదనంగా చెల్లించాల్సి వచ్చింది. దీనిపై శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ భారాలు వేయబోమని చెప్పి ఇప్పుడు ఇలా అడ్డగోలుగా భారాలు వేయడం సబబు కాదన్నారు.

79 యూనిట్లకు రూ.986

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంకలో కె.నాగేశ్వరరావు కుటుంబం నివాసం ఉంటోంది. నవంబర్ నెలలో వీరింటికి 70 యూనిట్లకు రూ.832 బిల్లు వచ్చింది. ఇందులో సర్‌ఛార్జ్ రూ.150, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జ్ రూ.34 వేశారు. డిసెంబర్‌లో 79 యూనిట్ల కరెంట్ వాడుకున్నారు. దీనికి రూ.986 బిల్లు వచ్చింది. ఇందులో సర్‌ఛార్జి రూ.150, ఎఫ్‌పిపిసిఎ 72, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జ్ రూ.34 వేశారు. యూనిట్ల ప్రకారం వాడుకున్న 79 యూనిట్లకు రూ.491.85 అయితే అదనంగా రూ.494.15 పడింది. అసలు వాడుకున్న దానికంటే కొసరు ఛార్జీలే అధికంగా ఉండటంతో లబోదిబో మంటున్నారు.



ADDR CHEMUDULANKA ALAMURU
CAT :2 PH :1
SCAT : LT Commercial - Commercial
CONTRACTED LOAD 1.539KW
CONNECTED LOAD 1.539KW
MNo 3012080 MF:1.0

	READING	MONTH	STS
PRES KWH	10281	05-12-2024	1
PREV KWH	10202	04-11-2024	1

AVG UNITS	84
BILLED UNITS	79
RMD	0.51KVA
ENERGY CHRG	491.85
FIXED CHRG	115.42
CUST CHRG	40.00
ED	79.00
SURCHARGES	150.00
ED INT	0.14
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	72.86
FPPCA2 CHRG	37.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	-0.27
BILL AMOUNT	986.00
GOVT SUBSIDY	0.00
BILL AFT SUB	986.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/24	0.00
AFT 01/04/24	0.00
NET BILL	986.00
DUE DATE	19-12-2024

32 యూనిట్లు తగ్గినా బిల్లులో మాత్రం మార్పు లేదు

ఆలమూరు మండలంలోని మడికిలో గంగిశెట్టి దొరబాబు నివాసం ఉంటున్నారు. ఆ ఇంటికి అక్టోబర్ నెలకు కరెంటు బిల్లు 215 యూనిట్లగాను 1139 రూపాయలు వచ్చింది. అలాగే డిసెంబర్ నెల విద్యుత్ బిల్లు 183 యూనిట్లకు గాను 1138 రూపాయలు వచ్చింది. అయితే విద్యుత్ వినియోగం తగ్గిన బిల్లు యథాతథంగా రావడంతో వారు ఆవేదన చెందుతున్నారు.

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

సమాజంలో ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలని స్థానిక ప్రాంతీ య ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శంకర్రావు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి నందు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే వారోత్సవాల సందర్భంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్, దుప్పట్లు, చీరలు స్థానిక పట్టణ పరిధిలోని ప్రముఖుల ద్వారా సేకరించి పంపిణీ చేశామన్నారు. ఈ ఈ సందర్భంగా డాక్టర్ శంకర్రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. అందరికీ ఆరోగ్యం, గౌరవాన్ని భరోసా ఇవ్వాలన్నారు. జిల్లాని ఎయిడ్స్ రహితంగా మార్చా లని ఎయిడ్స్ నిర్మూలనకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందన్నా రు. ప్రభుత్వ వైద్యశాలల్లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. ఎఆర్‌టి సెంటర్ల ద్వారా హెచ్ఐవి చికిత్స కు మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలన్నారు. ఫెసిలిటీ సెంటర్లల్లో వ్యాధిగ్రస్తులకు సకాలంలో మందులు పంపిణీ చేస్తూ ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొట్టాల్సిన బాధ్య త అందరిపై ఉన్నదన్నారు. ప్రజలకు ఎయిడ్స్ వ్యాప్తిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ పరిమితిని తగ్గించుటకు కషి చేసున్న సిబ్బందిని, అత్యుత్తమ సేవలు అందించిన ఎన్‌జిఒలకు, హెల్త్ వర్కర్లను అభినందించారు. కార్యక్రమంలో అల్లాడిస్వామి నాయుడు, స్థానిక పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బొర్రా ఈశ్వరరావు, అదనపు డిఎం డిహెచ్ఒ డాక్టర్ భరత లక్ష్మి, డాక్టర్ అనూష దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వివిధ సంస్థలు దాతలు, చందన బ్రదర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఇచ్చిన దుప్పట్లు, చీరలు వలవల శివరావుచే పంపిణీ చేశారు. పోలిశెట్టి యేసు, భీమేశ్వర బజార్ వారిచే పౌష్టికాహార కిట్లు, జల్లి సుజాత వారిచే చీరలు పంపిణీ చేశారు లింగోలు పండు నాయకులు భోజనం ఏర్పాటు చేశార. కార్యక్రమంలో నల్ల రాంబాబు ఏరియా ఆసుపత్రి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ శంకర్రావు

జనవరి12న బాడీ బిల్డింగ్ పోటీలు

ప్రజాశక్తి - అమలాపురం

స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 12న అమలాపురంలో కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ సంయుక్త ఆధ్వర్యంలో మొట్టమొదటి యునైటెడ్ డిస్ట్రిక్ట్ జోనల్ బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెంట్ ఒంటెద్దు వెంకన్న నాయుడు తెలిపారు. శుక్రవారం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు అధ్యక్షతన ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. సెక్రెటరీ కంకిపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోటీలకు అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ పోటీలను నాలుగు విభాగాలుగా మొత్తం 10 కేటగిరీల్లో నిర్వ:హిస్తారన్నారు. విజేతలకు నగదు పురస్కారాలు, మెరిట్ సర్టిఫికెట్, మెడల్, నేషనల్ షీల్డు బహూ కరిస్తార న్నారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, కాంపిటీషన్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ మట్టపర్తి సముద్రం, నార్ని శ్రీను, చిక్కం రాజబాబు పాల్గొన్నారు.



బ్రోచర్ విడుదల చేస్తున్న నిర్వాహకులు

రైతులకు మద్దతుగా 'వైసిపి' నిరసన

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

కలెక్టరేట్ వద్ద శుక్రవారం జిల్లా పరిధిలో వైసిపి శ్రేణులు రైతులు మద్దతుగా నిరసన తెలిపారు. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వారికి రూ.25,000 సబ్సిడీ ముందుగా ఇవ్వాలని వైసిపి జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్ డిమాండ్ చేశారు. అనంతరం రైతులకు సంబంధించిన పలు సమస్యలపై కలెక్టరేట్ డిఆర్ఒ వి.మదన్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, కుడిపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, వైసిపి నియోజకవర్గాల కోఆర్డినేటర్లు గొల్లపల్లి సూర్యారావు, చిర్ల జగ్గిరెడ్డి, పిల్లి సూర్యప్రకాష్, పొన్నాడ వెంకట సతీష్ కుమార్, వైసీపీ పార్టీ రైతు విభాగం నాయకులు త్రినాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీ ఎంపీ చింతా అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ర్యాలీ

రామచంద్రపురం: రాష్ట్ర వైసిపి పిలుపుమేరకు రామచంద్రపురం నియోజకవర్గంలోని ఆ పార్టీ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. రామ చంద్రపురం నుంచి అమలాపురం వరకు కోటిపల్లి మీదుగా జరిగిన ర్యాలీలో పలువురు నాయ కులు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. ర్యాలీలో వైసిపి ఇన్‌ఛార్జి సూర్యప్రకాష్ మాట్లా డుతూ రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని రైతులకు అందించే సహాయం అందించాలని, రంగు మారిన ధాన్యాన్ని సేకరించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణం నియోజ కవర్గం కె.గంగవరం, కాజులూరు మండలాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రపురం నుంచి ర్యాలీగా వెళ్లిన వైసిపి నాయకులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విలసవిల్లి ప్రవచన దేవుని సంఘం ప్రార్ధన మందిరంలో శుక్రవారం స్థానిక సంఘ పాస్టర్ టికెవి ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ దంపతులు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ సలాది ఊర్మిళదేవి పాల్గొని మాట్లాడుతూ సర్వ మానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో బిషప్ జి.అబెద్నగో , సిస్టర్ టి.దీవెన కుమారి,సంఘ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ ఊర్మిళదేవి దంపతులు

కార్టూ'నిజం'



అయినవిల్లిలో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వరుని స్వామి 2025 క్యాలెండర్‌ను పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన ముందుగా స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నూతన కేలెండర్‌ను ఆయన కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారి ఎం సత్యనారాయణ రాజు, స్థానిక సర్పంచ్ కాకర శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, కూటమి నాయకులు మద్ద చంటిబాబు, పోలిశెట్టి రాజేష్, సలాది బుచ్చిరాజు, అక్క శెట్టి దుర్గారావు, కుడుపూడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ గిడ్డి

వెంకటేశ్వరరావుకు పలువురి అభినందన

ప్రజాశక్తి - అల్లవరం

గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందుకున్న గోడి బాలుర గురుకుల పాఠశాల ఆర్ట్స్ ఉపాధ్యాయులు మద్దా వెంకటేశ్వరరావుకు శుక్రవారం పలువురు అభినందలు తెలియజేశారు. పి.గన్నవరం మండలం మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్ర్యమంలో పి.గన్నవరం ఎంఎల్‌ఎ సభ్యులు గిడ్డి సత్యనారాయణ, స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్ తెలంగాణ సాంస్కృతిక సారధి, గద్దర్ కుమార్తె వెన్నెల, మాజీ ఎంఎల్‌ఎ పాములు రాజేశ్వరి దేవి పాల్గొని వెంకటేశ్వరరావుకు గద్దర్ జాతీయ సేవ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావుకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారిని టి.ఉమాదేవి పాఠశాల అపెక్స్ కమిటీ సభ్యులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, గోడి గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి, ఎంపిటిసి సభ్యురాలు కాండ్రేగుల వాణి, అచ్యుతం పాఠశాల ప్రిన్సిపల్ నక్క శ్రీనివాస్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బీర భరత్ కుమార్, వైస్ చైర్మన్ యాళ్ల నాగలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.

గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు

విద్యుత్ అంతరాయాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

సబ్ స్టేషన్లలో తరచు విద్యుత్ అంతరాయాలు సంభవిస్తున్నాయని, వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి పనులు వేగవంతం చేశామని విద్యుత్ శాఖ సూపరిండెండెంట్ ఇంజినీర్ రాజబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు, ఎడిఇ సిహెచ్.శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ అంతరాయల నివారణ కోసం జరుగుతున్న పనులను వారు శుక్రవారం పరిశీలించారు. అలాగే దాని స్థితిగతులపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సబ్ స్టేషన్లలో విద్యుత్ అంతరాయాలపై పలు ఫిర్యాదులు అందాయన్నారు. వాటిని అధిగమించేందుకు సిబ్బందితో తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ సంబంధించి తాతపూడి, గుమ్మిలేరులకు చెందిన 11 కెవి.ఫీడర్లలో అంతరాయాల నివారణకు మండల పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించిన విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయవలసి వచ్చిందని వారు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పగటిపూట పూర్తిగా నిలుపుదల చేసి పనులు పూర్తి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ డి.ఎం.కె.దుర్గప్రసాద్, లైన్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, కెవి.సుబ్రహ్మణ్యం నాయుడు, లైన్మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ పరిశీలిస్తున్న అధికారులు

అమలాపురంలో విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

'యువ ఉత్సవ్'లో 'వెంకటేశ్వర' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

డిస్ట్రిక్ట్ యువ ఉత్సవ్ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచారని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ కెవిఆర్ఎఎన్.నరసింహారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని అన్నారు. తమ కళాశాల విద్యార్థులు ఎఎల్.సుస్మిత, ఎఎన్.భవాని, జి.తులసి క్లాసికల్ గ్రూప్ డ్యాన్స్, పొటోగ్రఫీ వర్క్ షాప్ లో ఉఎస్.అన్వర్ లు జిల్లా మొదటి బహుమతి సాధించారన్నారు.వీరికి కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతుల మీదగా రూ.10 వేలు నగదు, మెమెంటోలు, సర్టిఫికెట్లను అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మల్లిపూడి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ కెఎస్‌విఎన్.మనోహర్, సీనియర్ లెక్చరర్ వై.వరప్రసాద్, ట్రయినర్లు సిహెచ్. జాన్ పాల్, ఎస్.సంసోను,సేవారత్న కరాటం ప్రవీణ్, ఇంజినీర్ కె.దిలీప్ ,డాక్టర్ హేమ విజేత తదితరులు విజేతలను అభినందించారు.

సాయి విశ్వాస్ ఆసుపత్రిలో బాలికకు శస్త్రచికిత్స

బాలిక పొట్ట నుంచి కేజీన్నర జుట్టు తొలగించిన డాక్టర్ గంధం విశ్వనాథ్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక సాయి విశ్వాస్ ఆసుపత్రిలో కడుపునొప్పితో బాధపడుతున్న బాలిక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని శుక్రవారం డాక్టర్ గంధం విశ్వనాథ్ తెలిపారు. ఉప్పలగుప్తం మండలం భట్టుపాలెంకు చెందిన 15 సంవత్సరాల బాలిక కడుపునొప్పితో బాధ పడుతోంది. దీంతో బాలిక తల్లిదండ్రులు అమలా పురంలోని సాయి విశ్వాస్ ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్ గంధం విశ్వనాథ్ పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం బాలిక పొట్టలో భారీగా జుట్టు ఉన్నట్లు స్కానింగ్ ద్వారా గుర్తించారు. వెంటనే సర్జరీ చేసి ఆమె కడుపులో ఉన్న కేజీనర జుట్టును తొలగించారు. బాలికకు వింత అలవాటు ఉండటంతో రహస్యంగా గత మూడు సంవత్సరాలుగా తన జుట్టు తానే తింటుందనీ మూడు నెలలుగా తరచుగా వాంతు లు రావడంతో బాలిక తల్లిదండ్రులు భయపడి ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షలో బయటపడింది. కడుపులో ఇంత మొత్తంలో జుట్టు బయటపడడం ఆస్పత్రి వైద్యులు, స్థానికులు వాటిని పరిశీలించారు.

శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ విశ్వనాథ్

'చలో గుంటూరు' జయప్రదానికి పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్ష కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విడదీసే కుట్రలు చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టేందుకు మాలలు ఐక్యంగా ఉద్యమించాలని అమలాపురం మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ అన్నారు. ఈ నెల 15న గుంటూరులో జరిగే మాల మహా గర్జనను జయప్రదం చేయా ఆయన పిలుపునిచ్చారు.22 మండలాల మాల ముఖ్య నాయకులతో స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హర్షకుమార్ మాట్లాడుతూ మాలలకు వ్యతిరేకంగా మందకష్ణను అడ్డుపెట్టుకొని పాలక ప్రభుత్వాలు కోర్టులను సైతం ప్రభావితం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చేసేందుకు తాపత్రయం పడుతున్నాయని ఆరోపించారు. ఇది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆర్టికల్‌లోని 341 కు వ్యతిరేకమని షెడ్యూల్ కులాలందరూ ఐక్యంగా జీవించాలని అంబేద్కర్ కోరుకున్నారని తెలిపారు. నేటి పాలక ప్రభుత్వాలు మాలలకు, ఎస్‌సిలోని ఇతర కులాలకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. మాలల ఐక్యతకై వారి సమస్యల పరిష్కారానికి ఈనెల 15న గుంటూరులో మాలల మహాగర్జన నిర్వహిస్తున్నారనిదీనికి అంబేద్కర్ కోనసీమ జిల్లా నలుమూలల నుండి మాలలంతా వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు డిబి.లోక్, జంగా బాబురావు, ఇసుకపట్ల రవిబాబు, రేవు తిరుపతిరావు, గడ్డం సురేష్ బాబు, పొలమూరి మోహన్, పెనుమాల చిట్టిబాబు, ఉండ్రు ఆశీర్వాదం తదితర నాయకులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఉప్పలగుప్తం: గుంటూరు నల్లపాడు లో ఈనెల 15న జరిగే మాలల మహాగర్జన విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం దళిత సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు అధ్యక్షతన మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సాధన సమితి జిల్లా కన్వీనర్ జంగా బాబురావు మహాగర్జనకు జిల్లాల నుంచి బయలుదేరే అంశాలపై చర్చించారు. అనంతరం మాలల మహాగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, అమలాపురం నియోజకవర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జ్ పొలమూరి మోహన్ బాబు, మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకట బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో మహాగర్జన పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వివిధ అంశాలపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- మామిడికుదురు

మండల పరిధిలో అన్ని గ్రామాల సర్పంచ్ లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు 17,18 తేదీల్లో మండల పరిషత్ కార్యాలయంలో 'సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల'పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామని ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. అదే విధంగా ఈ నెల 20న మండల పరిధిలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, జడ్‌పిటిసి సభ్యులకు ఆర్‌జిఎస్‌ఎ, 2025-26 జిపిడిపి, బిపిడిఎ, డిపిడిపి లపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమాలకు పైన పేర్కొన్న వారందరూ విధిగా హాజరు కావాలని కోరారు.

17, 18 తేదీల్లో

పి.గన్నవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 17,18 తేదీలలో గ్రామాలలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడునని ఎంపిడిఒ కెవి.ప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణకు మండల పరిధిలో అన్ని గ్రామాల సర్పంచులు, లైన్ డిపార్ట్మెంట్లు, గ్రేడ్-1 నుంచి గ్రేడ్-6 వరకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫంక్షనరీలు హాజరు కావాలని కోరారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి - రాజోలు

ప్రమాద ఘటనలో గాయపడిన యువకుడి చికిత్స పొందుతూ మృతి చెందాడని శుక్రకారం పోలీసులు తెలిపారుర. రాజోలు మండలంలో సోంపల్లి శివాలయం సమీపంలో గురవారం రాత్రి రెండు మోటర్ సైకిళ్ల ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలోశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు కు చెందిన కొరత్తిక బాబి(కార్తీక్) గాయపడ్డాడు. చికిత్స కోసం అతనిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బాబి సొంత పనులని మిత్తం బైక్ పై మండపేట వెళ్లి తిరిగి వస్తుండగా ఈప్రమాదం జరిగింది. ఈ ఘటనపై మృతుని తల్లి దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ కుమార్ తెలిపారు.

సారా విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

సర్కిల్ పరిధిలోని నాటు సారా విక్రయిస్తున్న వారిపై ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో ఇద్దరిని క్రవారం అరెస్ట్ చేశారు. మండలంలోని మడికికి చెందిన యు.శాంతకుమారి, మండపేట మండలంలోని ఏడిదకి చెందిన యార్లగడ్డ వీరవేణిలు నాటు సారా విక్రయిస్తుండగా మొత్తం 10 లీటర్లు సారాతో అదుపులోకి తీసుకున్నామని ఆలమూరు ఎక్సైజ్ సిఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను ఆలమూరు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా వారికి ఆయన రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో సిఐ నాగేశ్వరరావు తోపాటు ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న జిల్లా ఎస్‌పి

నకిలీ కరెన్సీ నోట్ల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

నకిలీ కరెన్సీ నోట్లు తయారుచేసి, చలామణీ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.లక్షా 33,500 నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారని జిల్లా ఎస్‌పి బి. కష్ణారావు తెలిపారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ సమీపంలోని వీరవల్లి కేంద్రంగా 12 మంది ముఠా సభ్యులుగా ఏర్పడి నకిలీ కరెన్సీ నోట్ల ముద్రణ చేస్తూ ఆ నోట్లను చలామణీ చేస్తున్నారని తెలి పారు. ఈ నకిలీ కరెన్సీ ప్రింటింగ్‌కు వాడిన ప్రింటర్లు, ల్యాప్‌టాప్, ఇతర పరికరాలను నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.. నకిలీ కరెన్సీ నోట్ల ముఠాలో ప్రధాన నిందితులు రాజోలు మండలం తాటిపాక మఠంకు చెందిన పాస్టర్ కోళ్ళ వీర వెంకట సత్యనారాయణ, అనపర్తికి చెందిన సత్తి వీర రాఘవ రెడ్డి, కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన షేక్ మస్తాన్‌లను అరెస్టు చేసిన పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి దొంగ నోట్లు ముఠా అరెస్టుకు కషి చేసిన పోలీసు అధికారులను ఎస్‌పి కష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడలో శుక్రవారం ఎరువులు పురుగు మందుల షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్‌లో ఎరువుల అమ్మకాల్లో బుక్ బ్యాలెన్స్, గ్రౌండ్ బ్యాలెన్స్ తేడాలు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేశారు. గంగా ట్రేడర్స్ దుకాణంలో వివిధ రకాల మందులను సీజ్ చేశారు. విజిలెన్స్ సిఐ టిఎన్‌వి.రాజు, తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ పి.సరోజిని ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కెవివి.సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల్లో ఈ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సప్తగిరి నర్సరీలో థాయ్‌లాండ్ మొక్కల పెంపకం

ప్రజాశక్తి- కడియం

పలు రకాలు థాయిలాండ్ పండ్ల మొక్కలకు నిలయంగా మారింది బుర్రిలంకలోని సప్తగిరి నర్సరీ. కొన్నేళ్లుగా థాయిలాండ్ నుంచి అనేక రకాలు మొక్కలను దిగుమతి చేసుకుని వాటికి అంట్లు కట్టి ఇక్కడ వాతావరణానికి అనుగుణంగా తీర్చి దిద్దుతున్నారు సప్తగిరి నర్సరీ రైతు కుప్పాల దుర్గారావు. అనంతరం ఇక్కడి నర్సరీ రైతులకు తక్కువ ధరలకు వెరైటీ పండ్ల మొక్కలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే తరహాలో మరో నూతన 'పసుపు రంగు సీతాఫలం' పండ్ల పంటను అందుబాటులోకి తెచ్చారు. మూడేళ్ల క్రితం థాయిలాండ్ నుంచి మొక్కను తెచ్చిన దుర్గారావు ఇక్కడి వాతావరణానికి అనుగుణంగా పెంచి పోషించారు. ఆ మొక్క ఇప్పటికి పెరిగి పెద్దదై కాయలు కాయడంతో పాటుగా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. రైతు దుర్గారావు మాట్లాడుతూ ఈ సీతాఫలం సంవత్సరానికి రెండుసార్లు దిగుబడిని ఇస్తుందన్నారు. లోపల గుజ్జు ఎంతో రుచిగా పోషకాలు కలిగి ఉంటుందని తెలిపారు. అలాగే ఇప్పటికే అంట్లు కట్టడం ద్వారా కొన్ని మొక్కలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

ముమ్మిడివరంలో నీటి సంఘాల ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నీటి సంఘాల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించాలని ముమ్మిడివరం తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఎంపిడిఒ టిఎస్.వెంకటాచార్య అధ్యక్షతన శుక్రవారం నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఎన్నికల పిఒ, ఎపిఒ, సిబ్బందికి నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా తహశీల్దార్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ నీటి సంఘాల డైరెక్టర్ మరియు డిస్ట్రిబ్యూటర్ ఎన్నికల ప్రక్రియను సజావుగా స క్రమంగా నిర్వహించడంలో పిఒ, ఎపిఒలు పారదర్శకంగా భాద్యతలు నిర్వహించాలన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరక్కుండా పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గోపాల కష్ణ, ఇరిగేషన్ ఇంజినీర్ శ్రీ లేఖతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

14న నీటి సంఘాలకు ఎన్నికలు

రామచంద్రపురం: మండలం పరిధిలో నీటి వినియోగదారుల సంఘాలకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నామని రామచంద్రపురం తహశీల్దార్ ఎం.సావిత్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాట్లాడుతూ రామచంద్రపురం, తోటపేట, వేగాయమ్మపేట, వెలంపాలెం, వెల్ల నీటి సంఘాలకు అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారన్నారు. 14న ఉదయం 8. గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీటి వినియోగదారుల సంఘం ఎన్నిక నిర్వహిస్తారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హసన్‌బాద), జిల్లా పరిషత్.ఉన్నత పాఠశాల (వేగాయమ్మపేట), ఎంపిపి పాఠశాల (వేగాయమ్మపేట), జిల్లా పరిషత్ హైస్కూల్ (ద్రాక్షారామ) జిల్లా పరిషత్ హైస్కూల్ (వెల్ల), జూనియర్ కళాశాల(హైస్కూల్,డిగ్రీకళాశాల)రామచంద్రపురం పట్టణం, మండలం లోను ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు.

కపిలేశ్వరపురం మండలంలో..

కపిలేశ్వరపురం: మండలంలో ఐదు సాగు నీటి యాజమాన్యం సంఘాలకు సంబంధించి శనివారం సాగునీటి వినియోగ దారుల సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పి.చిన్నారావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలం పరిదిలో ఐదు నీటి యాజమాన్య వినియోగ దారుల సంఘాలు, 12 ప్రాదేశిక నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. మండలంలో కాలేరు, మాచర ,అంగర, వల్లూరు, తాతపూడి, గ్రామాలకు సంబంధించి 12 టిసిల చొప్పున ఉన్నాయన్నారు. కాలేరు లో 1722 మంది, అంగరలో 2361 మంది, మాచరలో 2638 మంది, తాతపూడిలో 2146 మంది, వల్లూరులో 2766 మంది మొత్తం11,633 మంది, సాగునీటి వినియోగదారులు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉందన్నారు. కాలేరు, అంగర ,మాచర, వల్లూరు, ఉన్నత పాఠశాలల్లో, తాతపూడి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో రైతులు పాస్‌బుక్‌గాని, ఆధార్‌గాని, విఆర్ఒ ధ్రువ పత్రం గాని తీసుకువెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ కోరారు .

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

బండారులంకలో పండు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

బాధిత కుటుంబాలకు శుక్రవారం పలువురు ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇవి..

అమలాపురం రూరల్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బండారులంక గ్రామానికి చెందిన బట్టు నాగ మల్లేశ్వరరావు(పండు) మరణించాడు. మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆర్థిక సహాయన్ని అందజేశారు. బండారులంక జడ్‌పి ఉన్నత పాఠశాల 1994-1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు రూ.1,05,500 సమకూర్చారు. ఈ ఆర్థిక సహాయాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు సంబంధిత పత్రాలను అందజేవారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని పండుతో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తెలియజేశారు. అనంతరం పండు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రావులపాలెం:** బ్రైన్ స్ట్రోక్ బారిన పడిన చిన్నారికి అక్షయ సేవా సంస్థ శుక్రవారం చేయూత అందించింది. రాజోలు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన చిన్నారి బైరిశెట్టి ప్రజ్ఞశ్రీ హైఫీవర్ కారణంగా బ్రైన్ స్ట్రోక్ రావడంతో వైద్యం నిమిత్తం రూ.15లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో ఆర్థిక స్తోమత లేక ఆకుటుంబం రావులపాలెం అక్షయ సేవాసంస్థను ఆశ్రయించారు. స్పందించిన సేవాసంస్థ రూ.10 వేలు, మేడపాటి బాలాజీ రెడ్డి (లండన్) రూ.5 వేలు, మిరియాల సుబ్బరాజు రూ.వెయ్యి, దండుప్రోలు విజయ్ రూ.వెయ్యి మొత్తం రూ.17వేలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంస్థ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం చేస్తున్న అక్షయ సేవా సంస్థ

స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ ఆవిష్కరణను తిలకించిన అధికారులు

ప్రజాశక్తి - అమలాపురం

స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ను శుక్రవారం సిఎం చంద్రబాబు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఆవిష్కరించారు. ఈ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కోనసీమ జిల్లాలో పలువురు అధికారులు వీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములై స్పందన, సలహాలు, సూచనలు అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా డాక్యుమెంట్లును మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో రూపొందించారన్నారు. స్వర్ణాంధ్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను వినూత్న ఆవిష్కరణలతో ప్రోత్సహిస్తూ ఉద్యోగాల కల్పన చేపట్టాలన్నారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ప్రగతి పథ సంకల్పానికి ప్రతీకగా ఈ విజన్ డాక్యుమెంట్ ను తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అన్ని రకాలుగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజానీకం సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలను రచించామన్నాయరు. ప్రస్తుతం ఉన్న తలసరి ఆదాయాన్ని 2047 నాటికి 40 రేట్లు పెంచాలని ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి పాలనలో సమూలమైన మార్పులు తీసుకువచ్చామన్నారు. పేదరిక నిర్మూలన ఉపాధి కల్పన నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికి నీటి భద్రత వ్యవసాయ సాంకేతికత ప్రపంచ స్థాయి పంపిణీ వ్యవస్థ శక్తి ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛంద, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత అను 10 సూత్రాల ఆధారంగా డాక్యుమెంట్ ను రూపొందించామన్నారు. చివరిగా ప్రతిజ్ఞను చేయించారు.

డాక్టర్ రవితేజకు పలువురి అభినందన

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ రవితేజను సన్మానిస్తున్న నాయకులు

సేవలకు గాను పురస్కారాలు అందుకున్న డాక్టర్ కారెం రవితేజకు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. పట్టణంలో కోనసీమ కేర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కారెం రవితేజ వైద్య వృత్తి లో ఉత్తమ సేవలు అందిస్తున్నందుగాను ఇటీవల జిల్లా స్థాయిలో కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. జాతీయ స్థాయి న్యూఢిల్లీలో ఎక్సలెన్స్ అవార్డు - 2024 అందుకున్న సందర్భంగా కోనసీమ కేర్ ఆసుపత్రి నందు సామాజిక ఉద్యమ నాయకులు బొంతు రమణ ఆధ్వర్యంలో కారెం రవితేజను శుక్రవారం ఘనంగా సత్కరించారు. బొంతు రమణ మాట్లాడుతూ డాక్టర్ కారెం రవితేజ మెడికల్ క్యాంపులు చేపడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పేదలకు భారం లేకుండా వైద్య సేవలు అందిస్తున్న రవితేజ కు ఇటువంటి అవార్డు లు ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమం లో నాయకులు చిక్కాల సత్య ప్రసాద్, కోనాల అంబేద్కర్, జక్కల అరుణ్ కుమార్, గిడ్ల వెంకటేశ్వర రావు, సాధనల శ్రీనివాస్, గూటం సాయి, గెల్లా వెంకటేష్, బొంతు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోహన్ బాబు అరెస్ట్‌కు పాత్రికేయుల డిమాండ్

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల సినీ నటుడు మోహన్‌బాబు పాత్రికేయునిపై చేసిన దాడి జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఈస ందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలుచోట్ల శు క్రవారం నిరసన తెలిపారు. తక్షణం మోహన్‌బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

అమలాపురం : సినీ నటుడు మోహన్ బాబు పాత్రికేయునిపై దాడి ఖండిస్తూ అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలని అమలాపురం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. మోహన్ బాబు బే షరతుగా మీడియాకు క్షమాపణ చెప్పాలన్నారు. మోహన్ బాబు మీడియాపై దాడిని సినీ పరిశ్రమ కూడా ఖండించాలని, తక్షణమే మోహన్ బాబును అరెస్ట్ చేయకపోతే ఉద్యమం ఉధృతం చేసి సినీ పరిశ్రమ వార్తలను బహిష్కరణ చేసే సమయం కూడా ఆసన్నమవుతుందనీ జర్నలిస్టులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్‌పి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. **రామచంద్రపురం:** సినీ నటుడు మోహన్ బాబు టివి9 పాత్రికేయునిపై దాడి చేసి గాయపరిచిన సంఘటనపై రామచంద్రపురం నియోజకవర్గం విలేకరులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులకు రక్షణ కల్పించాలని, మోహన్‌బాబును వెంటనే అరెస్ట్ చేయాలని, చట్టపరమైన చర్యలు చేపట్టాలని, విలేకరులకు ప్రతిష్టమైన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని రామచంద్రపురం ఆర్‌డిఒకు అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా విలేకరులు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** ఇటీవల సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడి చేయడాన్ని పి.గన్నవరం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం పి.గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బి.శివకష్ణ కు పి.గన్నవరం జర్నలిస్ట్ అసోసియేషన్ (ప్రెస్స్ క్లబ్) అధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. జర్నలిస్ట్‌పై దాడి చేసి కేవలం క్షమాపణలు చెపితే సరిపోదు తక్షణమే సిని నటుడు మోహన్ బాబుని అరెస్టు చేయాలని పి.గన్నవరం ప్రెస్ క్లబ్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విత్తనాల నాగ్ కిషోర్, కోశాధికారి కోన సత్యనారాయణ, ట్రూత్ న్యూస్ చానల్ ఎండీ చప్పా మోహన్ కష్ణ , డైరెక్టర్ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు వేంద్ర శ్రీనివాస్, నారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాలేరు రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ చిన్నారావు

పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు శుక్రవారం నిర్వహించారు. అధికారులు పాల్గొని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

కపిలేశ్వరపురం : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. శుక్రవారం కాలేరు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ దాయం కావేరి శేఖర్ బాబు అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి, డిఎల్‌డిఒ కామేశ్వరరావు, తహశీల్దార్ చిన్నారావు మాట్లాడుతూ భూ సమస్యల పై రైతులు దరఖాస్తు చేసుకుంటే వాటిని త్వరితగతిన పరిష్కారానికి కషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ సమస్యలపై రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, ఆన్లైన్ చేశారు. అధికారులు సిబ్బంది కొద్ది సేపు గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అర్జమ్మ, కార్యదర్శి యు. సుప్రియ, విఆర్‌ఒలు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు **మామిడికుదురు :** భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎస్‌జెవి రామ్మోహన్‌రావు, తహశీల్దార్ వైవి.సుబ్రహ్మణ్యాచార్యులు అన్నారు ఆదుర్రు కళ్యాణ మండపంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో బళ్ళ శ్రీనివాస్, పలు శాఖ ల అధికారులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:**కామనగరువు గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం గ్రామ సర్పంచ్ నక్కా అరుణ కుమారి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కిషోర్ బాబు పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలోని భూ సమస్యలను పరిష్కరించడానికి ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు, ఆర్.సత్యనారాయణ, కార్యదర్శి సూరపరాజు, విఆర్‌ఒలు బాలాజీ, పి వెంకటేశ్వరరావు, జెఎబిసి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా భూ సమస్యల పరిష్కారం

తాళ్లపూడి: ప్రజలు తమ భూ సమస్యలను రెవెన్యూ గ్రామ సభల ద్వారా తక్షణం పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రవీందర్‌నాథ్ అన్నారు. రెవెన్యూ గ్రామసభల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అన్నదేవరపేట సచివాలయం వద్ద గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభలో భూ సమస్యల పరిష్కారానికి తొమ్మిది దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ సర్వేయర్ సత్యనారాయణ, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకెలో ఈ నెల 9 నుంచి జనరేటివ్ ఎఐ ఫర్ డేటా అనలిటిక్స్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ కెవి.రమణ, ఐక్యూఎసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్, యుసిఇకె వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జివిఎస్‌ఆర్.దీక్షితులు, యుసిఇకె సిఎస్‌ఇ విభాగాధిపతి, వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్.రామకృష్ణయ్య, ఎంఎస్‌ఎంఇ ప్రతినిధి వి.స్వప్న వేదికనలంకరించగా సిఎస్‌ఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్ఎస్ఎస్ఎస్ఎన్.ఉషాదేవి, డాక్టర్ ఎస్.సురేఖ కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొఫెసర్ కెవి. రమణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వ్యవస్థాపకులుగా మారిన తర్వాత ఎందరికో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చునన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లోనూ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి ఐదేళ్ల ప్రోగ్రామ్ ప్రవేశపెడుతోందని, రాష్ట్రంలోని జెఎన్‌టియుకె, ఆంధ్రా యూనివర్శిటీలకు మాత్రమే ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించేందుకు అవకాశం లభించిందన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఎఐ ఆధారిత నూతన ఆవిష్కరణలు చేపట్టడంతో పాటు వ్యవస్థాపకులుగా తయారు కావచ్చునన్నారు. ప్రొఫెసర్ ఎంహెచ్‌ఎం.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జెఎన్టియుకెలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఇప్పటివరకు 10 ప్రోగ్రామ్‌లను ఎఐ ఆధారిత ప్రోగ్రామ్‌లుగా రూపొందించినట్టు తెలిపారు. ప్రొఫెసర్ జివిఎస్‌ఆర్.దీక్షితులు, ప్రొఫెసర్ ఎన్.రామకృష్ణయ్య, ఎంఎస్‌ఎంఇ ప్రతినిధి వి.స్వప్న మాట్లాడుతూ మాట్లాడారు. అనంతరం వర్క్ షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు, రీసోర్స్ పెర్సన్స్‌కు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు, అధ్యాపకులు, జెఎన్ టియుకె, అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి -కరప

తమ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో 104 ఉద్యోగులు అరట్లకట్ట సర్పంచ్ గోపి సత్యవేణికి శుక్రవారం వినతిపత్రం అందించారు. 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు మాట్లాడుతూ ఉద్యోగులు వేతనాలను సకాలంలో చెల్లించాలని, 104 వైద్య సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒలకు జిఒ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, డిఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

పని దినాలు తక్కువ ఉన్న పాఠశాలల నిర్వహణ

ప్రజాశక్తి - అమలాపురం

220 రోజుల కంటే తక్కువ రోజులు పని చేసిన పాఠశాలల్లో 14వ తేదీ (రెండవ శనివారం) పాఠశాలలను నిర్వహించుకోవచ్చని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఇఒ సలీం బాషా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందరూ డివైఇఒలు, ఎంఇఒలు, యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీనిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలు ఉన్న పాఠ శాలలకు విధిగా సెలవు ఇవ్వాలన్నారు. ఈ నెల 15న నిర్వహించవలసిన కాంపిటీషన్ పూర్తి చేయాలన్నారు.

5వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలకు ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్నామన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, సెలవులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మె శిబిరంలో సంఘ నాయకులు కెవి.రమణ, ఆకుల రామకృష్ణ, స్వామి, భాస్కర్, భద్రరావు, పి.సాయి కృష్ణ, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

16న మోడల్ కెరీర్ సెంటర్ వద్ద జాబ్ మేళా

రాజమహేంద్రవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈ నెల 16న జాబ్ మేళాను నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్‌చంద్రప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్లరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయన్నారు. ఐటిఐ, డిప్లమో, బి,టెక్, ఎంబిఎ పూర్తి చేసిన 19 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు రెజ్యూమ్‌తో పాటూ ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9988853335, 8712655686, 8790118349, 8790117279 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పులి కదలికలపై ఫారెస్ట్ సిబ్బంది నిఘా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

గిరిజన ప్రాంతాలైన బురదకోట, దారపల్లి ప్రాంతాల్లో పులి కదలికపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచామని, ట్రాప్ కెమేరాలు ఏర్పాటు చేశామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.దుర్గారామ్ ప్రసాద్ తెలిపారు. గిరిజన ప్రాంతవాసులు పులి కదలికలపై ధైర్యంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. పులి సంచరిస్తున్న ప్రాంతాలైన లంపకలోవ, రౌతుపాలెం తదితర గ్రామాల్లో పొలాల్లోనూ, అటవీ ప్రాంతాల్లో జంతువులను వేటాడటానికి కరెంటు వైర్లు పెట్టడం తమ దృష్టికి వచ్చిందని తక్షణమే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అటవి ప్రాంతాల్లోను, సబ్ ప్లాన్ ప్రాంతాల్లో కరెంటు వైర్లు పెట్టకుండా ఎలక్ట్రికల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి ఫారెస్ట్ అధికారులకు సహకరించాలన్నారు. కొన్ని గ్రామాల్లో పులి సంచరిస్తోందని, పాదాలు పంట పొలాల్లో ఉన్నాయని ఫోన్ చేసి గందరగోళం సృష్టిస్తున్నారని తెలిపారు. అటువంటి పాదముద్రలు ఉంటే అటవీశాఖ అధికారులకు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వాలన్నారు.

ఉరితాళ్లతో జీడిపిక్కల కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మూసివేసిన జీడి పిక్కల ఫ్యాక్టరీని తెరిపించి తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ శుక్రవారం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూసివేసి 28 రోజులు గడుస్తున్నా యాజమాన్యం, ప్రభుత్వం గానీ కనీసం స్పందించలేదన్నారు. ఫ్యాక్టరీ మూసివేయడంతో 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.వీరబాబు, గోవింద్, కృష్ణారావు, ధర్మాజీ తదితరులు ఉన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినది

పి గన్నవరం మండలం , కుందాలపల్లి పి.వి.పాలెం గ్రామ కాపురస్తులు దాశిరెడ్డి దొరబాబు తండ్రి: వీర రాఘవులు, డోర్ నెంబర్ 2-26-1, డాక్యుమెంట్ నెం: **877/1983**, సర్వే నెంబర్ **55-4** గల **0.20** సెంట్ల భూమికి సంబంధించిన డాక్యుమెంట్ కుందాలపల్లి నుండి పి.గన్నవరం సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది. దొరికిన వారు దయచేసి ఈ క్రింది అడ్రసు కి అందజేయగలరు .

దాసిరెడ్డి దొరబాబు
తండ్రి: వీర రాఘవులు, డోర్ నెంబర్ 2-26-1
పి.వి.పాలెం ,కుందాలపల్లి పిన్: 533229.
పి.గన్నవరం మండలం
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఫోన్: 7569131555.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.18/2024

కుడుపూడి ఝాన్సీ లక్ష్మి మరియు ఇతరులు ...వాదులు
మరియు
D3:వాసంశెట్టి భరత్ కుమార్ S/o.late మాధవరావు వయసు 44 సంవత్సరములు, వేమవరప్పాడు ,అమలాపురం మండలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ...3వ ప్రతివాది

పై నెంబరు దావా లో 3వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా సమన్లు పంపగా మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన చేయడమైనది. ఈ దావా వాయిదా ది. **21-01 -2025** తేదీన ఉన్నది. కావున ఆరోజు మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉదయం **10:30** గంటలకు కోర్టులో హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

శ్రీ కోర్టు వారి అనుమతితో
కాండ్రేగుల వర ప్రసాద్
అమలాపురం, అడ్వకేట్
సెల్:9393003681
అమలాపురం
12-12-2024

CHANGE OF NAME

I. KADHIRI GURUMURTHY (old Name) s/o Satyam, R/O D.NO. 48-7-1, kambala Vari street Jagannaickpuram, Kakinada urban, Kakinada District, A.P state 533002, have changed my name from **KADHIRI GURUMURTHY** (old name) to **KADIRI GURUMURTHY** (New name) Henceforth, I shall be known as **KADIRI GURUMURTHY** for all purposes

IN THE COURT OF THE HON'BLE VIth ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.597/2016 in O.S.No.145/2016
Between:
Ummidi Subbarao ...Petitioner/Plaintiff
and
1) Obilisetti Suryanarayana Murthy (died) and others ...Respondents/Defendants
To: Respondents/Defendants:
2: Obilisetti Satyavathi, W/o. (late) Suryanarayana Murthy, aged 68 years, House wife, R/o. D.No.29-1-20, Cinema Road, Kakinada.
4: Batchu Naga Ratna Kumari, W/o. Appla Swamy, aged 45 years, House wife, R/o. D.No.4-1-56, Cinema Road, Kakinada.

పై నెంబరు పిటిషన్/దావాలో 2వ మరియు 4వ రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు/సమన్లు పంపించినను తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **30-12-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్/దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

M.MOHAN KUMAR
Advocate & Notary
#9-285, Gopikrishna Colony,
Turangi, Kakinada Rual - 533016
Cell: 9989154470